# మేనిఫెస్టో విడుదల పట్ల బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు







సత్తుపల్లి: రింగ్‌సెంటర్‌లో సంబురాలు జరుపుకుంటున్న నాయకులు, వేంసూరు: ఎంపీపీకి స్వీట్లు తినిపిస్తున్న నాయకులు, కల్లూరు: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

సత్తుపల్లి, అక్టోబర్ 15: తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం మేనిఫెస్టో ప్రకటించడం పట్ల సత్తుపల్లిలో బీఆర్ఎస్ నాయకులు రింగ్‌సెంటర్‌లో సంబురాలు జరుపుకున్నారు. పటాకులు కాల్చుతూ మిఠాయిలు తినిపించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ మాట్లాడుతూ ప్రమాద బీమా, కేసీఆర్ భీమా...కుటుంబాలకు ధీమా పథకం, ప్రతి కుటుంబానికి సన్నబియ్యం, రూ.400లకే గ్యాస్‌సిలిండర్, ఆసరా పింఛన్లు, రైతుబంధు సాయం పెంపు, సౌభాగ్యలక్ష్మి పథకాలను మేనిఫెస్టోలో చేర్చి పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించి మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ పీఠం అధిరోహిస్తారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు చల్లగుళ్ల కృష్ణయ్య, షేక్ రఫీ, అంకమరాజు, వల్లభనేని పవన్, మేకల నర్సింహారావు, గఫార్, రాజ్‌కుమార్, పర్వతనేని వేణు, రామిశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

**పెనుబల్లిలో..**

పెనుబల్లి, అక్టోబర్15: తెలంగాణ పేద, ధనిక, మధ్యతరగతి రైతులు, మహిళలు అందరూ ఆమోదయోగ్యమైన అభివృద్ధి చెందే మేనిఫెస్టోను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని, దీంతో ప్రతిపక్షాలకు దిమ్మతిరిగి పోయిందని బీఆర్ఎస్ శ్రేణులు అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టోకు మద్దతుగా సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సండ్రకు బీఫాం అందజేయడం పట్ల వారు రింగ్‌సెంటర్‌లో పటాకులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. తెలంగాణ చరిత్రలోనే లిఖించ తగ్గ మేనిఫెస్టో అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భుక్యా ప్రసాద్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మందడపు అశోక్ కుమార్, నాయకులు లక్కినేని వినీల్, కోటగిరి సుధాకర్ బాబు, కొత్తగుండ్ల అప్పారావు, తేజావత్ తావునాయక్, తడికమల్ల తాతారావు, కాకాటి ప్రకాశ్, ఎలమర్తి శ్రీను,



తల్లాడ: సంబురాలు చేసుకుంటున్న నాయకులు

గంధం దుర్గయ్య, నరుకుళ్ల సత్యనారాయణ, ఎస్‌కే గౌస్, వంగా గిరిజాపతి, మల్లెల సతీశ్, మల్లెల శ్రీను, పానెం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**వేంసూరులో..**

వేంసూరు, అక్టోబర్15: ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఇచ్చే మేనిఫెస్టోను విడుదల చేయడంతో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. స్వీట్లు తినిపించుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుగా తీసుకెళ్లడంతో పాటు,రానున్న రోజుల్లో ఎన్నికల దృష్టిలో ఉంచుకొని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా మెనిఫెస్టోను విడుదల చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, పార్టీ కార్యదర్శి కంటే వెంకటేశ్వరరావు, దొడ్డా వెంకటకృష్ణారావు, దొడ్డ చిన్నకేశవరెడ్డి, లచ్చగూడెం సొసైటీ చైర్మన్ గండ్ర సోమిరెడ్డి, జాబిశెట్టి కోటేశ్వరరావు, కో ఆప్షన్‌సభ్యులు రహీం, యాకుబ్, రాయల మోహన్‌రావు, కిన్నెర రాము, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**తల్లాడలో..**

తల్లాడ, అక్టోబర్15: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజారంజకమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ దూపాటి భద్రరాజు అన్నారు. మేనిఫెస్టో విడుదల చేసి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు బీఫాం అందించడం పట్ల తల్లాడ రింగ్‌రోడ్డులో పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. నాల్గోసారి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని, మూడోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం పక్కా అన్నారు. కార్యక్రమంలో నాయకులు జీవీఆర్, షేక్ యూసుఫ్, బొడ్డు వెంకటేశ్వరరావు, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, గుండ్ల వెంకటి, చల్లా నాగులు, తేళ్లూరి రఘు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

**కల్లూరులో..**

కల్లూరు, అక్టోబర్ 15: బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించడం, సత్తుపల్లి నియోజకర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు బీఫారం అందించడం పట్ల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రింగ్ సెంటర్‌లో మిఠాయిలు పంచి పటాకులు కాల్చి సంబురాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మేనిఫెస్టో ప్రతిపక్షాలకు చెక్‌పెట్టే విధంగా ఉందని, చేసిన అభివృద్ధిని గడపగడపకూ తీసుకువెళ్లి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా, సత్తుపల్లిలో ఎమ్మెల్యే సండ్రను నాల్గవ సారి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ ఇస్మాయిల్, కమ్లీ, నాయకులు పెడకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, కృష్ణ, గుర్రం శ్రీనివాసరావు, రాచమళ్ల నాగేశ్వరరావు, చారుగండ్ల సందీప్, కాటేపల్లి రజనీకాంత్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కట్టా అర్లప్ప, బానోత్ కృష్ణ, బైర్ల కాంతారావు, కంభంపాటి పుల్లారావు, రామడుగు ప్రసాద్, కిరణ్, ఏనుగుల అంజి, యంగల పెంటయ్య, వెంకటేశ్వర్లు, పుల్లాచారి, బీరవల్లి పురుషోత్తం, రామకృష్ణ, రాంబాబు, రమేశ్, శేఖర్, సురేశ్, నాగిరెడ్డి, ఇసాక్, చారి, జానీ పాల్గొన్నారు.

## సండ్ర గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సత్తుపల్లి, అక్టోబర్ 15: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను త్వరలో జరుగనున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ ఓటర్లను కోరారు. ఆదివారం పట్టణంలోని వివిధ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను పంచారు. సండ్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు షేక్ రఫీ, గఫార్, మేకల నర్సింహారావు, మరికంటి శ్రీను, సురేశ్ పాల్గొన్నారు.

## ఆర్టీసీలో గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ ఆఫర్




మాట్లాడుతున్న డీఎం రాజ్యలక్ష్మి

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 15: ఆర్టీసీ ఉద్యోగులు దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి పండుగలను ఛాలెంజ్‌గా తీసుకుని ప్రయాణీకులను వారి స్వగ్రామాలకు క్షేమంగా చేరవేస్తూ సంస్థ అభివృద్ధికి కృషిచేయాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి అన్నారు. ఆదివారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు డిపో ఆవరణలో 'గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ లోగో'తో కూడిన జెండాను ఆవిష్కరించారు. అనంతరం డీఎం మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి జనవరి 22 వరకు ఆర్టీసీకి పండుగ అని, ఈ పండుగ రోజుల్లో ప్రయాణీకులకు సుఖవంతమైన ప్రయాణం అందిస్తూ అత్యధిక ఆదాయాన్ని ఆర్జించే విధంగా ఉద్యోగులందరూ సమిష్టి కృషితో పనిచేయాలన్నారు.శబరిమలై భక్తుల సౌకర్యార్థం సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేశామని, బస్సులు కావాల్సిన స్వాములు సత్తుపల్లి డిపోలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎంఎఫ్ సాహితీ, టీఐ–2 వీడీ రెడ్డి, టీఐ–3 సుబ్బారావు, ఏడీసీలు బాలస్వామి, వెంకటయ్య, కాంతారావు, తిరుపతయ్య ఉద్యోగులు పాల్గొన్నారు.

## చలమాల వర్ధంతి సభ

పెనుబల్లి, అక్టోబర్15: స్థానిక చలమాల సూర్యనారాయణ భవన్‌లో ఆదివారం సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు అధ్యక్షతన సూర్యనారాయణ 41వ వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు మోరంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాసరావు, శీలం సత్యనారాయణరెడ్డి, రావుల రాజబాబు, అవనిగడ్డ పున్నారావు, పద్మ, కొలికపోగు సర్వేశ్వరరావు, రాజేశ్వరరావు, వేముల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకుడు వంగా గిరిజాపతి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల సమ్మేళనం



ఒకేవేదికపై ఆనాటి గురువులు, విద్యార్థులు

తల్లాడ, అక్టోబర్15: తల్లాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995–96లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు మండలంలోని వెంకటగిరి క్రాస్‌రోడ్డు ఆర్‌బీ గార్డెన్స్‌లో ఒకే వేదికపై కలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్మృతులను నెమర వేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఆనాటి ఉపాధ్యాయులను పూలదండలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం భోజనాలు చేసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు.

## ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

వేంసూరు, అక్టోబర్15: మండలంలోని కందుకూరు గ్రామంలో ఇటీవల మృతిచెందిన కుటుంబాలకు రాజ్యసభ సభ్యుడు, హెట్రో అధినేత బండి పార్థసారథిరెడ్డి ఒక్కో కుటుంబానికి రూ.5వేలు చొప్పున 15 కుటుంబాలకు, ఇటీవల వివాహాలు జరిగిన కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేలు చొప్పున 25 కుటుంబాలకు నగదు పంపించగా వాటిని ఆదివారం నాయకులు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, నాయకులు గొర్ల ప్రభాకర్‌రెడ్డి, మందపాటి వెంకటరెడ్డి, సాంబశివరెడ్డి, సీతారామిరెడ్డి, పాపిరెడ్డి నాగరాజు, బూరుగు ఇస్సాక్, మురళీ, పురుషోత్తం పాల్గొన్నారు.

# ప్రారంభమైన శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలు







సత్తుపల్లి రూరల్: బుగ్గపాడు కనకదుర్గమ్మ ఆలయం వద్ద భవానీ దీక్షాపరులు, పెనుబల్లి: కొత్తకారాయిగూడెంలో పూజలు, సత్తుపల్లి టౌన్: హోమంలో పాల్గొన్న భక్తులు

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 15: మండలంలోని బుగ్గపాడులోని కనకదుర్గమ్మ ఆలయంలో దసరా పర్వదినం పురస్కరించుకుని ఆదివారం శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకుడు యార్లగడ్డ దయానంద్ ఆధ్వర్యంలో గ్రామంలో 108 మంది భవానీమాల ధరించి పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, మహానివేదన నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు రోజూ అమ్మవారికి అష్టోత్తర శత నామావాళి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవరాత్రుల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**సత్తుపల్లి టౌన్..**

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 15: పట్టణ శివారులోని జేవీఆర్ పార్కు ఎదురుగా ఉన్న జ్ఞాన సరస్వతి ఆలయంలో ఆదివారం అమ్మవారు బాలాత్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 6 గంటల నుంచి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన, అభిషేకాలు, లలితా సహస్ర నామ పారాయణం నిర్వహించారు. అనంతరం అర్చకులు హోమం నిర్వహించగా భక్తులుపాల్గొన్నారు. పలు మండపాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొడిమెల అప్పారావు, మాదిరాజు పుల్లారావు, ఎంఎస్ఆర్ శర్మ, ఎస్ఎల్ నర్సింహారావు, ఊటుకూరి వినోదరావు, భక్తులు పాల్గొన్నారు.



పెనుబల్లి: తాళ్లపెంటలో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు

**పెనుబల్లిలో..**

పెనుబల్లి, అక్టోబర్ 15: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు మండల వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. పలుగ్రామాల్లో ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి అమ్మవారిని కొలువు తీర్చారు. మండపాల వద్ద మహిళలు కుంకుమపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.